# World Breast feeding week in AIIMS Bibinagar

epaper.eenadu.net

## ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలు

**బీబీనగర్, న్యూస్‌టుడే:** బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆగస్టు 1 నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. తల్లిపాలు ఇవ్వడంపై కౌన్సెలింగ్ నిర్వహించారు.



ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

కార్యక్రమంలో పీడియాట్రిక్స్ హెచ్‌వోడీ ప్రొఫెసర్ డాక్టర్ సిబబ్రత్త పట్నాయక్, హెచ్‌వోడీ ఓబీజీ ప్రొఫెసర్ డాక్టర్ నబ్నితా పట్నాయక్, సీఎంఅండ్ ఎఫ్ఎం అదనపు ప్రొఫెసర్ డాక్టర్ గోవింద్‌రావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ లత పాల్గొన్నారు.

**ఆలేరు:** తల్లి పాలతో బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని..ఇది బిడ్డ భవిష్యత్తు ఎదుగుదలలో చాలా ఉపయోగ పడుతుందని ఆలేరు ఐసీడీఎస్ సీడీపీవో రేకల స్వరాజ్యం అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం ఐసీడీఎస్ ఆలేరు ప్రాజెక్టు కార్యాలయం ఆధ్వర్యంలో ఆలేరు సీహెచ్‌సీ ఆసుపత్రి సందర్శన కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉమారాణి, ఆండాళు, జంగమ్మ, రమణకుమారి, జ్యోతి, నజీమున్నీసా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

Date : 05/08/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI )
PageNo : 03

సాక్షి

# ఎయిమ్స్‌లో తల్లిపాల వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

**బీబీనగర్:** మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీయాట్రిక్స్, ప్రసూతి, గైనకాలజీ విభాగం వైద్యులు తల్లిపాల ప్రాముఖ్యత, ప్రయోజనాలపై నర్సింగ్ అధికారులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అభిషేక్ జగదీష్‌చందే, నితిన్ అశోక్‌జాన్ పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంతో పాటు సిద్దాపురం, రహీంఖాన్‌పేట, పారుపల్లి, పల్లెపహడ్ గ్రామాల్లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ వాణిశ్రీ, అంగన్‌వాడీ టీచర్లు మేఘలత, శ్రీవాణి, ధనమ్మ, మంగమ్మ, కౌసర్‌భాను, సరోజన తదితరులు పాల్గొన్నారు.

05/08/2025 | Bonagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/